# 23

# దేవుని ఆత్మ

ఆది. 1:2 *Ruach 'Elohim*, "దేవుని ఆత్మ," సృష్టి సమయంలో జలముల ఉపరి భాగంమీద కదులుచుండెను (లేక తిరుగుచుండెను) అని చెప్తుతోంది. దేవత్వంలో ఈ వ్యక్తిని సూచించే *Ruach 'Elohim* అనే మాటల భావాన్ని చదువుదాం.

## RUACH అనే పదం యొక్క భావం

*Ruach* అనే పదానికి సందర్భానుసారంగా వేరైన అర్థాలుంటాయి. ఆది. 1:2లోని *ruach* అనే పదాన్ని అనేక తర్జుమాలు "ఆత్మ" అని అనువాదం చేశాయి. "శ్వాసించు" అని అర్థమిచ్చే క్రియావాచకంనుండి ఈ పదం తీయబడింది. దీని నామవాచక పదం "శ్వాస" అని కొన్ని సార్లు అర్థమిస్తుంది (ఆది. 6:17; కీర్తన. 146:4[1]). కొన్ని సార్లు "గాలి" (యోబు 41:16), కొన్ని సార్లు "వాయువు" (ఆది. 8:1), మరికొన్ని సార్లు "ఆత్మ" అని అర్థమిస్తుంది (కీర్తన. 31:5).

*Ruach 'Elohim* అనే మోషే ప్రయోగాన్ని యూదుల క్రొత్త తర్జుమా "దేవునినుండి వాయువు" అని తర్జుమా చేసింది. ఇలా చేసింది "ఆత్మ" అనేది సరియైన తర్జుమా కానందువల్ల కాదు, కాని ఆ తర్జుమాకు ఎడిటర్ - ఇన్ - ఛీఫ్ అయిన హారీ ఎం. ఆరిల్స్కీ ప్రకారం "తండ్రితోను కుమారునితోను పరిశుద్ధాత్మ దేవత్వాన్ని పంచుకోడు" అనే నమ్మకంతో వారీపని చేశారు. "ఆత్మ" అనేది "క్రైస్తవ వ్యాఖ్యానమని నిరాకరించి నట్టున్నూ," (Near Eastern background) "సృష్టి వర్ణనకు సంబంధించి ప్రాచీన తూర్పు సమీప ప్రాంతాల పూర్వ చరిత్ర 'వాయువు' అనే పదంవైపుకు మొగ్గు చూపినందుకును అది నిరాకరింపబడినట్టు" ఎడిటర్ తేల్చి చెప్పాడు. ఏదియెలాగున్నా, *Ruach 'Elohim* అనే బైబిలు పద ప్రయోగానికి సరియైన తర్జుమాను తూర్పు సమీప ప్రాంతాల కట్టుకథలనుబట్టి కనుగొనే విధం నిర్ణయించడం తెలివైన పనిగా తోచదు.

ఆది. 1:2లోని *ruach* అనే పదాన్ని దాని సందర్భంలో పరీక్షించినప్పుడు, దేవుని యొక్క *ruach* అన్నట్టు, *ruach* అనే పదం *'elohim* అనే పదంతో కట్టబడినట్టు ఒకడు కనుగొంటాడు. దాని అర్థం కేవలం "వాయువే" అయ్యుంటే, "దేవునియొక్క" అనే ప్రయోగంతో ఎందుకు అతికించబడాలి? పాత నిబంధనలో *Ruach 'Elohim* అని తొంభైనాల్గు సార్లు కన్పించే సంఘటనలను పరీక్షించినప్పుడు, ఆది. 1:2లో మాత్రమే "దేవుని వాయువు" అనే తర్జుమా రైటయ్యే అవకాశముంది.[2]

ఇతర పాత నిబంధన వచనాలు (యోబు 26:13, KJV; కీర్తన. 104:30), సృష్టి నిర్మాణంలో దేవుని ఆత్మయొక్క పాత్ర ఉన్నట్టు సూచిస్తున్నాయి. దీనిని బట్టి "దేవుని ఆత్మ" అనేది సరియైన తర్జుమా అని తేలిపోతుంది. దీనికి తోడు, *Ruach 'Elohim* అనే

ప్రయోగానికి వెనువెంటనే, ఆది. 1:26లో, తన సృష్టి కార్యక్రమంలో దేవునికి పోలివాడు లేక పోలివారు ఉన్నట్టు సూచిస్తుంది: "దేవుడు మన స్వరూపమందు మన పోలికెచొప్పున నరులను చేయుదము."

ఆది. 1:2నందు బైబిలుయొక్క మూల వాక్యంలో *ruach* అనేదాన్ని "వాయువు" అని తర్జుమా చేసే ఏ కారణం కనబడనందున, వెనువెంట వచ్చినదియు, సాధారణమైన లేఖన సందర్భాలు "ఆత్మ" అనే భావాన్ని ఆదరించుచున్నందునను, *Ruach 'Elohim* అని ఆది. 1:2లో కన్పించే ప్రయోగం "దేవుని ఆత్మ" అనియే తర్జుమా చేయవలసి యుంటుంది. అదే విధంగా, *Ruach 'Elohim* అనే ప్రయోగం దేవత్వపు వ్యక్తి యొక్క వర్ణనగా భావించవచ్చు.

## "దేవుని ఆత్మ" అనే పద ప్రయోగపు ప్రాముఖ్యత

"దేవుని ఆత్మ" అని దైవత్వపు వ్యక్తిని వర్ణించే ప్రయోగానికి కనీసం ఆరు ప్రాముఖ్యమైన భావాలున్నాయి.

1. **దేవత్వం.** ఆది, 1:2లో "దేవుని ఆత్మ" అనే ప్రయోగం దేవత్వంలో ఒకరికంటె ఎక్కువమంది ఉన్నట్టు తొలి సందేశమిస్తుంది. వాస్తవంగా, దేవత్వం ఒకటే ఎలాగుంటుందో అందులో ముగ్గురు "వ్యక్తులు" ఎలా ఆ ఒక్క దేవుడైయుంటాడో ఎవరూ సంపూర్ణంగా వివరించలేరు. ఆయన లక్షణములు శోధింపనశక్యములు, దేవుని ఆత్మ మాత్రమే దేవుని లోతైన సంగతులను ఎరుగగలడు (1 కొరింథీ. 2:10, 11). ఆయనను గూర్చి నరమాత్రులు ఎంత అల్పంగా వినగలరు (యోబు 26:14)!

దేవుని ఆత్మను గూర్చి నరులు ఎరుగగలిగింది ప్రశస్తమైనది. ఆయన ప్రతి స్థలంలో ఉన్నా, ఆయన మాత్రం వ్యక్తియై ఉన్నాడు. ఆయనకు మనస్సు ఉంది (రోమా 8:27); ఆయన వింటాడు, మాట్లాడతాడు (యోహాను 16:13), దుఃఖపడతాడు (ఎఫెసీ. 4:30). ఆత్మ క్రైస్తవునిలో నివాసం చేస్తాడు (గలతీ. 4:6), మరియు పరలోకంలో ఉండి వారికొరకు ప్రార్థిస్తాడు (రోమా 8:26, 27). పాపులు దేవుని కుమారులుగా మారడానికి వారిని ఆహ్వానిస్తాడు (ప్రకటన 22:17).

2. **దైవత్వపు తత్వం.** "దేవుని ఆత్మ" అనే పద ప్రయోగం దేవుని స్వభావాన్ని చిత్రిస్తుంది. ఆయన ఆత్మసంబంధమైన జీవి (యోహాను 4:24); ఎముకలు మాంసము కాదు (లూకా 24:39); రక్త మాంసాలు కాదు (1 కొరింథీ. 15:50). ఆత్మగా ఆయన మానవ కన్నులకు అగోచరుడు (కొలస్సీ. 1:15).

ఆత్మకు మాంసము ఎముకలు లేనందున, దేవత్వపు వ్యక్తికి – నాసికారంధ్రాలు, ముఖం, వీపు, కాళ్లు, చేతులు, కరములు, చెవులు, కన్నులు, కనురెప్పలు మరియు రెక్కలు అనే భాషను ఆరోపించడంలో (నిర్గమ. 15:8; 33:23; 24:10; ద్వితీయో. 33:27; యెషయా 59:1, 2; కీర్తన. 11:4; 91:4) అలంకార విధానంలోనే గ్రహింపవలసియుంటుంది. "మనుష్యులకు ఉన్నట్టే ఆయనకు (త్రాకబడగల) స్పృశించి తెలిసికొనగల శరీరము, ఎముకలు"[3] ఉన్నట్టు దైవత్వం యొక్క స్వభావాన్ని మత సంబంధమైన బోధకులు తప్పుగా భావించడం శోచనీయం.[3]

3. **కన్పించడం, కన్పించక పోవడం.** "దేవుని ఆత్మ" అనే పద ప్రయోగం ఎవడును ఎప్పుడైనను దేవుని ఎందుకు చూడనేరడో వివరిస్తుంది (నిర్గమ. 33:20; యోహాను 1:18; 1 తిమోతి 6:16). ఆత్మ అదృశ్యమైనది (కొలస్సీ. 1:15); అందువలన, మానవ నేత్రాలు దేవుని (ఎసెన్స్)

సారాన్ని ఎన్నడు చూడలేదు.

అయినా, దేవునికి సమస్తమును సాధ్యమే. భౌతికమైన రూపంలో తన్ను తాను కనుపరచుకొనడం ఆయనకు అత్యల్పమైన విషయం: గుడారపు ద్వారము వద్ద అబ్రాహామునకు నరుడుగా (ఆది. 18:1), మోషేకు అగ్నిగా (నిర్గమ. 3:2), ఇశ్రాయేలీయులకు దట్టమైన మేఘముగా (నిర్గమ. 19:9), ఏలీయాకు స్వరముగా (1 రాజులు 19:13), "ఇమ్మానుయేలు" అని పిలువబడే వ్యక్తిగా, నరరూపిగా (మత్తయి 1:23; యోహాను 14:9). మానవ నేత్రాలు దేవుని ఈ భౌతికమైన రూపాల్లో వీక్షించిన మాట వాస్తవమే అయినా, దేవత్వపు నిజ రూపంలో *ruach*, ఆత్మ – మానవ నేత్రాలతో చూడ సాధ్యం కాదు.

4. **మర్త్యము కాని.** "దేవుని ఆత్మ" అనే పద ప్రయోగానికి మరొక ప్రాముఖ్యమైన భావమేమంటే, దైవత్వపు వ్యక్తి మర్త్యుడు కాడు. దేవుడు (essence) సారంలో రక్తమాంసములైయున్నట్టయితే, అలాటి దేవత్వపు వ్యక్తి మర్త్యుడే; గనుక, ఆయన మృతినొందుతాడు. ఆయన నైజము ఆత్మ గనుక, ఆయన అక్షయుడైయున్నాడు (1 కొరింథీ. 15:50). ఆయన అమరత్వము కలవాడైయున్నాడు (1 తిమోతి 6:16).[4]

5. **స్థానికుడు కాడు.** దేవుని ఆత్మ ఒక స్థలానికే పరిమితి కానొల్లపడడు. ఆయన ప్రత్యక్షతలు (space) స్థలాల్లో జరుగగలిగినా, జరిగినా (ఆది. 18:33), దేవుడు సారంలో ఆత్మ అయ్యున్నందున, ఒక్క చోటునకే పరిమితుడై ఉండడు. ఏ పర్వతమును లేక దేవాలయమును – ఆకాశ మహాకాశములు – సహితము ఆయనను పట్టజాలవు (1 రాజులు 8:27). దేవుడు లేడని చెప్పబడే స్థలము ఏదీ ఉండదు (కీర్తన. 139:7-12).

6. **మానవ స్వభావము యొక్క వివరణ.** దేవుని స్వరూపమందు నరుడు ఎలా నిర్మింపబడ్డాడో "దేవుని ఆత్మ" అనే మాటలు వివరిస్తాయి. దేవుడు ఆత్మయై ఉన్నట్టయితే, మానవులలో ఆయన స్వరూపంకూడ ఆత్మయే అయ్యుండాలి. మన దేహాలు మన తల్లిదండ్రులవలన ప్రాప్తించాయి; కడకు మట్టితో నిర్మించబడినట్టివి; అయితే మనలో ప్రతి ఒక్కనియందు *ruach*, ఆత్మను రూపించినవాడు దేవుడే (జెకర్యా 12:1). ఆయన మన ఆత్మలకు తండ్రి; ఆయననుండి మన ఆత్మలు వచ్చాయి; అవి తిరిగి ఆయన వద్దకు వెళ్లుతాయి (ప్రసంగి 12:7; హెబ్రీ. 12:9). మానవ దేహాలు ప్రాముఖ్యమయినవై దేవునివలన అనుగ్రహింపబడిన మాట వాస్తవమే అయినా (1 కొరింథీ. 6:19, 20), అది మానవుని నిజమైన లేక అసలైన లక్షణం కాదు, దేవుని స్వరూపంలో చేయబడిందే అసలైనది.

శరీరము కేవలము నిష్ప్రయోజనం; ఆత్మయే జీవింపజేయువాడు (యోహాను 6:63). "భోజన పదార్థములు కడుపునకును కడుపు భోజన పదార్థములకును నియమింపబడి యున్నవి; దేవుడు దానిని వాటిని నాశనము చేయును. దేహము జారత్వము నిమిత్తము కాదుగాని, ప్రభువు నిమిత్తమే; ప్రభువు దేహము నిమిత్తమే" (1 కొరింథీ. 6:13). మానవుని ఆత్మ మాత్రమే నిలిచియుంటుంది; వానిలోని ఆ భాగం మాత్రమే దేవుని ఆత్మను పోలి చేయబడింది.

"దేవుని ఆత్మ" అనే పద ప్రయోగం దేవత్వపు వ్యక్తి యొక్క ప్రధాన లక్షణాన్ని చిత్రించుతూ దేవత్వాన్ని తేటపరచడానికి సహాయపడుతోంది. దేవుడు కన్పించడు, అయినా కన్పిస్తాడని బైబిలు ఎలా అనగలదో అది వివరిస్తుంది. దేవుడు "ఆత్మ" అయ్యున్నాడనే వాస్తవం – ఆయన ఎందుకు మృతినొందడో, ఆయన ఎందుకు ఒక్క చోటుకే పరిమితుడై యుండడో మనకు తెలుపుతుంది. మరియు నరునిలో ఆ భాగము దేవుని పోలికలో చేయబడినట్టు చూపుతుంది.

విశ్వం యొక్క సృష్టిలోను (ఆది. 1:2; యోబు 26:13; కీర్తన. 104:30లను కూడా చూడు). మానవ నిర్మాణంలోను (ఆది. 1:2, 26; యోబు 33:4) దేవుని ఆత్మకు భాగమున్నట్టు కన్పిస్తుంది.

---

సూచనలు

[1]కీర్తన. 146:4లో “ఊపిరి” అని KJVలో ఉంది. [2]ఉదాహరణల కొరకు, నిర్గమ. 21:3; సంఖ్యా. 24:2; 1 సమూ. 10:10; 2 దినవృ. 15:1 చూడు. “నా ఆత్మ” (ఆది. 6:3) “దేవుని ఊపిరి” (యోబు 27:3) అయ్యుండవచ్చు. [3]Joseph Smith Jr., *Doctrine and Covenants* (Salt Lake City: The Church of Jesus Christ of Latter-day Saints, 1974), 130:22. [4]ఒక భావంలో, జంతువులకు *ruach* ఉంది (ప్రసంగి 3:21), “ఊపిరి” లేక “ప్రాణము” అనే భావంతో కావచ్చు, అయితే వాటికి అమరత్వం లేదు.